## 3 గంటల కరెంట్‌తో పొలం పారకం కాదు..



చిల్పూరు : సీఎం కేసీఆర్ సార్ అధికారంలోకి వచ్చాక కరెంట్ ఫుల్‌గా వస్తున్నది. దీంతో వ్యవసాయం బాగుపడింది. పంట పొలాలకు నీళ్లు మంచిగ పారుతున్నయ్. ఉచిత కరెంట్ ఇస్తుండడంతో బిల్లులు కట్టాల్సినవసరం లేదు. కానీ, కాంగ్రెసోళ్లు అధికారంలోకి వస్తే 3 గంటల కరెంట్ అంటున్నరు. ఇట్లయితే వ్యవసాయం పడావుతది. 24 గంటల కరెంటే కావాలె. కాంగ్రెస్ నాయకులు రైతులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నరు. కాంగ్రెస్ ఓటేస్తే నిండా మునుగుడే. ఇప్పుడు 5 హెచ్‌పీ మోటర్లు వాడుతున్నం. 10 హెచ్‌పీ మోటర్లు కోనరు. కాంగ్రెస్ నాయకుల మాటలు రైతులు నమ్మొద్దు. వాళ్ల మాటలు వింటే మళ్ల పదేళ్ల కింద పడిన ఇబ్బందులు తప్పవు. కేసీఆర్ సార్ ఇస్తున్న కరెంట్ బాగుంది. మళ్లీ ఈసారి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకే మామద్దతు ఉటుంది.

**- ఏలుగేటి అశోక్‌రెడ్డి, రైతు , చిన్నపెండ్యాల**

## కాంగ్రెస్సోళ్లకు వ్యవసాయంపై అవగాహన ఉందా..?



రఘునాథపల్లి : వ్యవసాయ రంగానికి నిరంతర విద్యుత్ అవసరం. ఎంత కరెంట్ అవసరమనేది రైతుకు మాత్రమే తెలుసు. రేవంత్‌రెడ్డికి వ్యవసాయంపై అవగాహన లేదు. అందుకే ఎక్కడ పడితే అక్కడ రైతులకు వ్యవ సాయానికి 3 గంటలే చాలని చెబుతున్నరు. ఎప్పుడైనా వ్యవసాయం చేశాడా..? గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 5,6 గంటలు మాత్రమే ఇచ్చేది. అది కూడా రాత్రి 3 గంటలు, పగలు 3 గంటలు ఇచ్చేది.. కానీ, వ్యవసాయానికి ఏమాత్రం సరిపోయేది కాదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత రైతుల కోసం సీఎం కేసీఆర్ నిరంతరం ఉచిత కరెంట్‌ను అందిస్తున్నరు. ప్రస్తుతం రైతులు సంతోషంగా వ్యవసాయం చేసుకుంటూ ఆర్థికంగా ఎదుగుతున్నరు. రైతుల కోసం ఆలోచిస్తున్న తెలంగాణ కేసీఆర్ సారుకు ప్రత్యేక ధన్యవాదాలు. ఆయనకే రైతులు మద్దతుగా నిలిచి బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలె.

**- శివరాత్రి రాజయ్య, రైతు, శవాజీనగర్**



## కాంగ్రెస్ నమ్మించి.. బొండిగ కోసేరకం..

- **ఊసరవెల్లి రేవంత్‌ను తరిమికొట్టాలి**
- **బొడ్డు కరుణాకర్, ఏఐకేఎస్ జిల్లా కన్వీనర్**

లింగాలఘనపురం, నవంబర్ 26: పూటకో మాటలతో ప్రజలనే కాదు.. పార్టీలనూ నమ్మించి బొండిగ కోసే రేవంత్‌రెడ్డిని తరిమి కొట్టి.. కాంగ్రెస్‌ను ప్రజలు భూస్థాపితం చేయాలని ఏఐకేఎస్(అఖిలభారత కిసాన్ సంఘ్) రాష్ట్ర కోశాధికారి, జనగామ జిల్లా కన్వీనర్, మండలంలోని సిరిపురానికి చెందిన బొడ్డు కరుణాకర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో అధికారంలోకి రాగానే రైతుబంధు పథకాన్ని రైతులతో పాటు, కౌలు రైతులకిస్తామని ప్రకటించిందన్నారు. వాపును చూసి బలుపనుకుంటున్న రేవంత్ రెడ్డి తెలంగాణలో అధికారంలోకి వచ్చినట్లు కలలు కంటున్నారన్నారు. ఆలూ.. లేదూ.. సూలూ..లేదూ.. కొడుకు పేరు గోవిందం అన్నట్లుగా ఎన్నికల మ్యానిఫెస్టోనే మార్చడం రేవంత్‌కే చెల్లుతుందన్నారు. మొదటి నుంచి సీపీఎంతో దోస్తీ కట్టిన కాంగ్రెస్ మాటతప్పి తన నైజాని రుజువు చేసుకుందన్నారు. గిప్పుడే గిట్ల మాటలు మారుస్తున్న రేవంత్‌కు అధికారం అప్ప గిస్తే.. ఎంత మోసపోతామో ప్రజలు గమనించాలన్నారు. ఢిల్లీ చేతు ల్లో రాష్ట నాయకులు కీలు బొమ్మలన్నారు. వారు చెప్పి నట్లుగా మ్యానిఫెస్టోలో రైతుకూ, కౌలు రైతుకూ రైతు బీమా ఇస్తామన్నా రాష్ట్ర నాయకులు, ఢిల్లీ వాసుల సూచనలతో రేవంత్ మాటలు మారుస్తున్నారన్నారు. ప్రజలు వాస్తవాలు గమనించి ఆ పార్టీనీ రాష్ట్రంలో భూ స్థాపితం చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి అండగా ఉంటా

**కడియం శ్రీహరి**

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 26 : ఎస్సీ వర్గీకరణ చేయాలని దళితులు ఏండ్ల తరబడి ఉద్యమాలు చేస్తున్నా కాంగ్రెస్, బీజేపీలు దళితులను ఓట్ల కోసం వాడుకుంటున్నాయని, భవిష్యత్‌లో నిర్వహించే ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి అండగా ఉంటానని కడియం శ్రీహరి స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక ఈఆర్‌ఎల్ గార్డెన్‌లో స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ సర్పంచ్ నీరటి ప్రభాకర్ ఆధ్వర్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ (ఎమ్మార్పీఎస్ టీఎస్ ) రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ నిర్వహించిన మాదిగ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై ప్రకటన చేయని మోదీకి మంద కృష్ణ మాదిగ మద్దతు పలకడం విచారకరమన్నారు. ఎస్సీ వర్గీకరణపై తెలంగాణ శాసన సభలో ఏకగ్రీవ తీర్మానం చేసిన కాపీలను, ఉషా మెహరా



కడియం శ్రీహరికి మద్దతు ప్రకటిస్తున్న ఎమ్మార్పీఎస్ టీఎస్ సంఘం సభ్యులు

కమిటీ తీర్మానం, సుప్రిం కోర్టు తీర్పు పత్రాలను తీసుకుని సీఎం కేసీఆర్ నన్ను కూడా ఢిల్లీకి తీసుకెళ్లి ప్రధాన మంత్రికి అందించినట్లు తెలిపారు. ఆయినప్పటికీ బీజేపీ వర్గీకరణ చేపట్టలేదన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం నిర్వహించే ఉద్యమాలకు గతంలో అండగా నిలిచినా, భవిష్యత్‌లో కూడా మాట తప్పకుండా అండగా ఉంటానన్నారు. దళితుల కోసం, నియోకవర్గ అభివృద్ధి కోసం కృషి చేసే తనను ఆశీర్వదించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సింగపురం జగన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాదాసు వెంకటేశ్, చేపూరి వినోద్, ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు కే మోహన్, పీ సంజీవ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, వరంగల్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఎన్ చిన్నస్వామి, ఇల్లందుల రాజేశ్, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ విజయ్, పీ ప్రతాప్, పీ రాజేశ్, జిల్లా అధికార ప్రతినిధి ప్రశాంత్, శ్రీను, నర్సింహ పాల్గొన్నారు.

# కడియం గెలుపు కోరుతూ ఇంటింటా ప్రచారం

- **పలు గ్రామాల్లో బైక్ ర్యాలీలు**
- **ఈవీఎంలపై వివరిస్తున్న నాయకులు**
- **జోష్‌లో బీఆర్ఎస్ శ్రేణులు**

లింగాలఘనపురం, నవంబర్ 26 : మండలంలో బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ఈవీఎంలపై అవగాహన కల్పించారు. అదే సమయంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి ఓట్లు వేసి, అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కడియం శ్రీహరి మండలంలోని పలు గ్రామాల్లో 8వ విడుతల్లో రోడ్‌షోలు చేపట్టారు. ఆ సమయంలో ప్రతి గ్రామంలో అంచనాలకు మించి ప్రజలు తరలి వచ్చి మంగళహారతులు, బతకమ్మ, బోనాలతో స్వాగతం పలికారు. దీంతో బీఆర్‌శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. ఈ నేపథ్యంలో జీడికల్‌లో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు. నెల్లుట్లలో ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి, చిట్ల స్వరూపరాణి భూపాల్‌రెడ్డి, బర్ల అబ్బసాయిలు, గుర్రం బాలరాజుగౌడ్, నర్సింగ్‌రామకృష్ణ, మోటె వీరస్వామి, నవాబుపేటలో జిల్లానాయకుడు బొల్లంపెల్లి ఆధ్వర్యంలో నాయకులు తీగల సిద్దూగౌడ్, బూడిద జయరాజేశ్వర్‌గౌడ్, ముత్తినేని ఉపేందర్,సిరిపురంలో జరిగిన బైక్ ర్యాలీలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, నాయకులు



లింగాలఘనపురం : నవాబుపేటలో ఈవీఎంలపై అవగాహన కలిగిస్తున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు నాగేందర్



జఫర్‌గఢ్: తిమ్మాపూర్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు


మర్రి భాస్కర్‌రెడ్డి, బర్ల మాధవికుమార్, కృష్ణారెడ్డి, నాగారంలో బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు దుంబాల భాస్కర్‌రెడ్డి, మదారు, కౌడ ఆంజనేయులు, కళ్లెంలో మార్పుశ్రీనివాస్‌రెడ్డి,బుషిగంపల ఉపేందర్, చంద్రమౌళి, బుషిగంపల ఆంజనేయులు, మబ్బు కరుణాకర్, కుందారంలో మాజీ జడ్పీటీసీ గంగసాని రంజిత్‌రెడ్డి, వంగ నాగరాజు,లొక్కుంట్ల ఆగరాజు, బైరు యాకన్న, వనపర్తిలో మాజీ జెడ్పీటీసీ పోకల శంకరయ్య, గుగ్గిళ్ల శ్రీధర్, గోలి రాజిరెడ్డి, పటేలుగూడెంలో మాజీ ఎంపీపీ బోయిని శిరీశరాజు, గుమ్మడవెల్లిలో మాజీ జెడ్పీటీసీ గోసంగి కిష్టయ్య, కత్తుల శ్రీపాల్ రెడ్డి,మాణిక్యపురంలో చౌదరపెల్లి శ్వేతపూర్ణచందర్, చౌదరపెల్లి విజయభాస్కర్, మాజీ వైస్ ఎంపీపీ చౌదరపెల్లి శేఖర్, లింగాలఘనపురంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గవ్వల మల్లేశం, మాజీ మండలాధ్యక్షుడు ఏదునూరి వీరన్న, కేమిడి భిక్షపతి, శ్రీశైలం, కిరణ్‌కుమార్, ప్రభాకర్‌రెడ్డి, వాణిసురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

**కడియంను భారీ మెజార్టీతో గెలిపించాలి**

చిల్పూరు: మండలంలోని వంగలపల్లి, నష్కల్, చిన్నపెండ్యాల, పల్లగుట్ట, గ్రామాల్లో కారు గుర్తుకు ఓటెయ్యాలని బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారాలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ బ్యాలెట్ పేపర్‌తో గడప గడపకూ తిరుగుతూ ఓటర్లకు కారు గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. సీఎం కేసీఆర్‌ను మూడోసారి సీఎం కావాలని, బీఆర్ఎస్ ఎమ్మెల్యే స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంగాలపల్లి మాజీ సర్పంచ్ భూక్యా సుధాకర్, నష్కల్ సర్పంచ్ కర్నెకంటి స్వప్నావెంకటేశ్, మాజీ ఎంపీపీ జగన్మోహన్‌రెడ్డి, చిన్నపెండ్యాల సర్పంచ్ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, చిల్పూరు ఆలయ చైర్మన్ పోట్లపల్లి శ్రీధర్‌రావు, గ్రామ అధ్యక్షుడు చిట్యాల దయకర్, హరిబాబు, బీఆర్ఎస్ నాయకులు తాళ్లపల్లి సమ్మయ్య, రవిచంద్రర్, రవి, దాస్, ఎల్లయ్య, నాగేశ్వర్, రాజయ్య, శంకర్ పాల్గొన్నారు.

**గ్రామాల్లో ఉత్సాహంగా ప్రచారం ..**

జఫర్‌గఢ్ : బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపు కోరుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటా ప్రచారానికి ఓటర్లు సంపూర్ణ మద్దతును ప్రతిస్తున్నరు. మండల కేంద్రమైన జఫర్‌గఢ్, వడ్డెగూడెం, తిమ్మాపూర్, తమ్మడపల్లి(ఐ)తదితర గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన ఇంటింటా ప్రచారం సాగింది. ఇంటింటి ప్రచార కార్యక్రమానికి బీఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగూ బీఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతుబీమా, ఉచిత నాణ్యమైన కరెంట్, ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, బీసీలకు రూ.లక్ష ఆర్థిక సాయం, తదితర పథకాలపై అవగాహన కలిగించారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కడియం శ్రీహరి కారు గుర్తుకు ఓటు వేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రధాన వీధుల్లో ఇంటింటా ప్రచారం చేస్తూ, కిరాణ దుకాణాలు, హోటళ్లు, కూరగాయాల దుకాణాలు, సెలూన్, కుమ్మరి, కమ్మరి షాపుల వద్ద కారు గుర్తుకు ఓటేయ్యాలని కోరారు. ఇంటింటి ప్రచారంలో అన్ని వర్గాల ప్రజలు, ఓటర్లు కడియం శ్రీహరి కారు గుర్తుకే ఓటు వేస్తామని, సీఎం కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరారు. తమ్మడపల్లి(ఐ) సర్పంచ్ అనిత, బీఆర్ఎస్ జిల్లా నాయకులు సుధాకర్‌బాబు, శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ రాజ్‌కుమార్, తిమ్మాపూర్ సర్పంచ్ జ్యోతి, నాయకులు నాగరాజు, ఎర్ర నరేశ్, తిరుపతిరెడ్డి, బాబు, ఆయా గ్రామాల యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



చిల్పూరులో..

## కడియం శ్రీహరికి సంపూర్ణ మద్దతు

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 26 : కాలుష్య నియంత్రి, స్వచ్ఛమైన గాలి, ఆహార పదార్థాలను అందించేందుకు పదిహేనేళ్లుగా పని చేస్తున్న ఈపీబీడీవోఐ (ఎన్వీరాన్‌మెంటల్ ప్రొటెక్షన్ బయోడిజిల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా) సంస్థ ప్రతినిధులు కడియంకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు సంస్థ జాతీయ అధ్యక్షుడు లింగపల్లి చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ద్వారా కృషి చేయగల వ్యక్తి కడియం శ్రీహరి అని అందుకే కడియం విజయానికి తమ సంస్థలో ఉన్న ఐదు వందల మంది సభ్యులతో తాము సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో పీ సంజయ్‌కుమార్, వీ రాములు, ఎం రమేశ్, కే సురేందర్ రెడ్డి, బీ బాలరాజు, ఎస్ భిక్షపతి, ఎన్ యాకన్న, ఎం అణు, బీ గిరిబాబు, ఎన్ నర్సయ్య, బీ రాధిక, ఎన్ గీత, ఎన్ యాదలక్ష్మి, ఎన్ మహేశ్ తదితరులు పాల్గొన్నారు.